

# సూర్య

www.suryaa.com

నేటి దినపత్రిక

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,20 అక్టోబర్ 2025

8 పేజీలు


## తగ్గిన జీఎస్టీతో దేశ ఉత్పత్తులకు
# ప్రపంచ స్థాయి మార్కెటింగ్

**- సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ బైక్ ర్యాలీలో మంత్రి పార్థసారథి**






**నూజివీడు,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ సంస్కరణలు కారణంగా మన దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడతాయని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ 'కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏలూరు జిల్లాలోని నూజివీడు పట్టణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్‌ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్‌ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహ పరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మసెంటర్, పెద్ద గాంధీ బొమ్మసెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున సాగింది.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగినకార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలిగించిప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని,ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రజలకు మేలుజరిగేలా, ప్రజల జీవన విధానం మెరుగుపడి, ఆర్థికంగా అభివృద్ధితో సంతోషంగా ఉండాలన్నది ఆశయంతో జీఎస్టీ స్లాబులను గణనీయంగా తగ్గించాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర,

- తరువాయి 2లో..

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**: జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళి పండుగ ప్రతీకని,దీపావళి పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.పండగ వేళలో బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పర్యావరణహిత టపాసులు వినియోగించాలని కలెక్టర్ వెట్రిసెల్వి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# వైసిపిది రాజకీయ దిగజారుడుతనం

**- కులాల కుంపట్లు రాజేయాలనుకోవడం రాక్షస మనస్తత్వం**
**- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు ఘటనకు కుల రంగు పులిమి వైకాపా విష ప్రచారంచేయడం ఆపార్టీ రాజకీయ దిగజారుడుతనానికి, దివాళా కోరుతనానికి పరాకాష్ట అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రాష్ట్రజలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. ఆది వారం ఆయన పశ్చిమగోదావరి జిలా లోని పాలకొల్లులో మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు ఘటనకుకుల రంగు పులిమి.. అక్కడి శవ రాజకీయాల సృష్టించి ఆమంటల్లో చలి కాచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఇద్దరు వ్యక్తిగత గొడవలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆరెండు కులాలకు ఏమిటి సంబంధం? అని ఆయన నిలదీశారు. నిందితుడ్ని,అతనితండ్రిని అరెస్ట్ చేసి రిమాండ్కు పంపించిందన్నారు. బాధిత కుటుంబానికి వెన్నుదన్నుగా నిలచిందన్నారు.వాస్తవాన్ని వక్రీకరించి వైకాపా అవాకులు చావాకులు పేలడం కుల రంగుపూల మాలనుకోవడం ఆపార్టీ రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. కోడిగుడ్డుకి. బోడిగుండుకి

- తరువాయి 2లో..




# ‘ఆదిత్య’లో రంగ్‌మంచ్ సాంస్కృతిక కళావేదిక







కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రంగ్‌మంచ్ సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు కన్నులపండుగలా జరిగాయని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ యన్. సుగుణారెడ్డి మాట్లాడుతూ దీపావళి అంటే చీకటిపై వెలుగులు, చెడుపై మంచి విజయానికి సంకేతం అని తెలిపారు. ఈ దీపావళి అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, కాలుష్యరహిత దీపావళి జరుపుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ దీపావళి పండుగ భారతీయులందరికీ ఆనందం, వెలుగుల పండుగ అని తెలిపారు. దీపాలను వెలిగించి, లక్ష్మీపూజ చేసి, సంపద మరియు శ్రేయస్సు సంపాదించేందుకు మనం ప్రార్థిస్తాము అని తెలిపారు. ఈ పండుగ ద్వారా సమాజంలో ఏకత, స్నేహం పెరుగుతుందని, అందరూ సంతోషంగా జీవింతాలి అని తెలి పారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ దీపావళి సందర్భంగా తమ కళాశాలలో విద్యార్థినులు దీపావళి వృత్తాం తాన్ని ప్రదర్శనరూపంలో అలరించారని, మట్టితో విద్యార్థినులు ప్రమిద లను తయారుచేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారని, రంగవల్లికలతో, దీపాలతో అలంకరించారని తెలిపారు. అలాగే అధ్యాపకులకు కూడా క్విజ్ నిర్వహించి విజేతలను ఎంపికచేసి, బహుమతులు అందజేశామని



తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ దీపాలపండుగ అంటే మనిషితో ఉన్న అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞానదీపాన్ని వెలిగించేదని తెలిపారు. అందరూ సంతోషంగా, క్షేమంగా దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటిలలో విజేతలైన అధ్యాపకులకు విద్యార్థినులకు బహుమతులు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగ్‌మంచ్ కళావేదిక నిర్వాహకులు సి.హెచ్. దివ్యభారతి, యస్.మరియమ్ రిజ్వానా మరియు విద్యావాలంటీర్లు చిత్ర, మాన్య, సంధ్య గౌతమిని మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# దీపావళి పటాకుల షాపుల్లో భద్రతా ఏర్పాట్లు పరిశీలన

**– జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.మార్టిన్ లూథర్ కింగ్**

**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** దీపావళి పండుగను పురస్కరించుకుని కొవ్వూరు పట్టణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పటాకుల లైసెన్స్ షాపులను, అక్కడ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, షాపుల నిర్వాహకులకు తగిన సూచనలు చేయడం జరిగిందని జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.మార్టిన్ లూథర్ కింగ్ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పటాకుల షాపుల్లో ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ పరికరాలను పరిశీలించి, వాటి పనితీరును పరీక్షించారు. అలాగే అగ్నిమాపక సిబ్బందితో కలిసి భద్రతా ప్రమాణాలు, అగ్ని నిరోధక చర్యలు, షాపుల మధ్య దూరం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అగ్నిప్రమాదాలను నివారించడానికి షాపుల్లో తగినంత మట్టి, నీటి బకెట్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు సిద్ధంగా ఉంచాలని సూచిం



చారు. ప్రజలు, విక్రేతలు సురక్షిత దూరం పాటిస్తూ, అగ్నిమాపక శాఖ సూచనలు కచ్చితంగా పాటించాలన్నారు. దీపావళి సందర్భంగా ప్రజల భద్రతను కాపాడటానికి అగ్నిమాపక శాఖ పూర్తి సన్నద్ధతతో ఉందని జిల్లా అధికారి తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఉద్యోగాల్లో జనసేనకు అన్యాయం



**శంఖవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పౌరసరఫరా, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అనుబంధంగా రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నియమించిన ఉద్యోగాల్లో తమకు అన్యాయం జరిగిందని జనసేన పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంనకు సంబంధించి ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల రైతు సేవా కేంద్రాల ధాన్యం కొనుగోలు సిబ్బంది నియామకాల్లో వివక్షాపూరితంగా వ్యవహరించారనీ, మొత్తం ఉద్యోగాలు అన్నింటిలోనూ తెలుగు దేశం పార్టీ వారినే నియమించు కున్నారనీ, కూటమి ప్రభుత్వంలో భాగస్వా మ్యం అయిన జనసేన పార్టీని విస్మరించి, వారికి ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపిస్తూ, తమకు కూడా ఉద్యోగాలు ఇచ్చి న్యాయం చేయాలని జనసైనికులు కోరుతున్నారు. ఈ మేరకు విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సభ్యులు గొర్లె నాగేశ్వరరావు నేతృత్వంలో నియోజకవర్గంలోని కొంతమంది జనసైనికులు ఆదివారం కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఇంటికి వెళ్ళి ఆయనకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. 2024-2025 ఖరీఫ్, రబీ పంట కాలాలకు సంబంధించి ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మండలం 9, ప్రత్తిపాడు మండలం 13, శంఖవరం మండలం 4, రౌతులపూడి మండలం 7 చొప్పున మొత్తం 33 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 99 పోస్టులు అనగా టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఆపరేటర్, హెల్పర్ పోస్టుల్లో ఇప్పటికే సిబ్బందిని నియమించారనీ, వీరందరూ తెలుగుదేశం పార్టీ వారేనని ఎంపీకి వివరించారు. 33 కేంద్రాల్లో 99 పోస్టుల్లో మిత్రపక్షమైన జనసేన పార్టీకి ఎన్ని కేటాయిస్తారో తెలపాలని జనసైనికులు కోరుతున్నారు.

## తగ్గిన జీఎస్టీతో దేశ ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెటింగ్

**మొదటిపేజి తరువాయి**

రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ,ప్రజలలో కొనుగోలు శక్తిని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు.పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని,వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ సంస్కరణలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు, జీఎస్టీ ఫలాలు ప్రతీ కుటుంబానికి అందాలన్న లక్ష్యంతో నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ సీఈఓ ఎం.శ్రీహరి,నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ,కో ఆప్షన్ మెంబెర్ సిహెచ్.దుర్గ ప్రసాద్ నియోజకవర్గంలోని మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు,టిడిపి పార్టీ నూజివీడు పట్టణ అధ్యక్షులు జగదీశ్,ప్రముఖులు వాసు, ప్రభు,ఆది,ఇళయరాజా, ప్రసాద్,వేణు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిది రాజకీయ దిగజారుడుతనం

**మొదటిపేజి తరువాయి**

ముడి పెట్టినట్టు వైకాపా వికృత చేష్టలను,దిగజారుడు రాజకీయాలను రాష్ట్ర ప్రజలు ఛీకొడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. కాపులపై వైకాపా వలకబోస్తోన్న మొసలి కన్నీరు చూసి ఆసామాజిక వర్గీయులే నివ్వెరచేశారు పోతున్నారని ఎద్దేవా చేశారు.అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ కాపులకు చేసిన మేలు కాపుల గుండెల్లో ఉందన్నారు.. కాపులకు రాజకీయ అధికారంలో అత్యధిక భాగస్వామ్యం కల్పించిన పార్టీ.. తెలుగుదేశమే అన్న సంగతి గణాంకాలు తీస్తే వాస్తవాలు వెల్లడవుతాయని రామానాయుడు స్పష్టం చేశారు. పేటీఎం బ్యాచులతో, పెయిడ్ ఆర్టిస్టులతో సాక్షి మీడియాతో కులాల మధ్య చిచ్చు రగల్చటం దేశద్రోహ నేరం కన్నా దారుణమన్నారు. విష ప్రచారాలు చేసే అసాంఘిక శక్తుల పైన, వారిని వెనక ఉండి నడిపిస్తున్న వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## గుర్తుతెలియని కారణాలతో వ్యక్తి ఆత్మహత్య

**ఏలూరు,మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని కారణాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం మధ్యాహ్నం ఏలూరు నగరంలో చోటుచేసుకుంది.వంగాయగూడెంకు చెందిన గుడిపూడి చంద్రమౌళి (32) స్థానికంగా సెంట్రింగ్ వర్క్ చేస్తూ కుటుంబంతో కలిసి జీవిస్తున్నాడు. ఆదివారం ఇంటి వద్ద కరెంటు వైర్‌తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.వెంటనే అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతని మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

## రామకృష్ణ మిషన్ వైద్య శిబిరంలో 200 మందికి వైద్య సేవలు

**– రోగులకు అన్నదానం**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రామకృష్ణ మిష న్ గిరిజన సంచార వైద్య శాల రాజమండ్రి వారి అధ్వర్యంలో స్థానిక సిరిగిం దలపాడులో రామకృష్ణ మిషన్ ఆసుపత్రి వద్ద ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలియచేసారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ ఎస్.సంపత్ కుమార్, డాక్టర్ ఉమా మహేష్ పాల్గొని సుమారు 200 మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలియచేసారు. అవసరం అయినవారికి 67మందికి రక్తపరీక్షలు, 8 మందికి థైరాయిడ్ పరీక్షలు, నలుగురికీ ఇ.సి.జి లు, 6 మందికి ఎక్స్‌రేలు, 15 మందికి ఫిజియథెరపీ చేసినట్లు స్వామీజి తెలిపారు. రామకృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ విజ్ఞప్తి చేశారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్ దాసరి పెద్ద అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు, రోగులకు, సహాయకులకు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.

# 22న పురపాలక సంఘాల ఉద్యోగ,సిబ్బంది సమస్యలపై ధర్నా



**ఏలూరు,మేజర్ న్యూస్** : పురపాలక సంఘాలలో, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది సమస్యల పరిష్కారానికి నవంబర్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా జరపతల పెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 22 బుధవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక స్ఫూర్తి భవనంలో ఏఐటియుసి అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు అధ్యక్షతన జరిగింది. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టి 16 మాసాలు పూర్తయినప్పటికీ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారంలో ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు.11వ పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని, బకాయిపడిన డీఏలను తక్షణం చెల్లించాలని కోరారు. ఏరియా కార్యదర్శి ఏ. అప్పలరాజు మాట్లాడుతూ ఏలూరు కార్పొరేషన్‌లో సీనియర్స్ అందరికీ ప్రమోషన్లు ఇవ్వాలని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్,ఎన్ఎమ్ ఆర్‌లను రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ సిబ్బందికి నెలకి 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని అన్నారు.ఈనెల 22 బుధవారం ఉదయం 10:30 గంటలకు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో కార్పొరేషన్ ఉద్యోగ సిబ్బంది పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.సమావేశంలో ఏఐటియుసి, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్ శ్రీనివాసరావు,బి నారాయణరావు,డి వెంకటేశ్వరరావు, వర్కర్స్ యూనియన్ నాయకులు కాకాని సుబ్బారావు,బి శంకర్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వర్క శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హాథిరామ్ బర్సి ఉత్సవం - మహా భోగ్



**ఏలూరు,మేజర్ న్యూస్** : స్థానిక దొండపాడు స్వెట్ జిమ్ సెంటర్ వద్ద ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం,బంజారా భజరంగీ భేరి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ హాథి రామ్ మహా భోగ్ కార్యక్రమంను ధరావతు చోక్లా నాయక్,అన్నపూర్ణ దంపతుల చే ఘనంగా జరిగింది.ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ,జిల్లా అధ్యక్షులు బాణావతు మోహన రావు నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ హాథి రామ్ ఏడుకొండల పైన జీవ సమాధి అయిన త్యాగ దినాన్ని బర్సి ఉత్సవంగా జరుపుకుంటూ దేశవ్యాప్తంగా అన్నీ తండాల్లో మహా భోగ్ కార్యక్రమం చేయడం బంజారాల సాంప్రదాయం అని అన్నారు.ఈ సందర్భంగా ఎఐబిఎస్ఎస్ సంఘ జిల్లా నాయకులు భూక్యా రమేష్ నాయక్ మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామికి బాలాజీ అని నామకరణం చేయడమే కాకుండా అతనితో పాచికాలాట ఆడి దైవాన్నే ఓడించిన మహా భక్తుడు శ్రీ హాథిరామ్ అని అన్నారు.బంజారా భజరంగీ భేరి సంఘ జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ హాథి రామ్ చూపించిన ఆధ్యాత్మిక మార్గంలోనే అనాదిగా గోర్ బంజారాలు నడుస్తున్నారని, హాథిరామ్ మఠంలో గోర్ బంజారాల వారసత్వ హక్కులను తిరిగి కలిపించాలని,హాథి రామ్ మఠం పాలక మండలి నిర్వహణా బాధ్యతలు గోర్ బంజారాలకు అప్పచెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు.

బంజారా భజరంగీ భేరి జిల్లా నాయకులు ధరావతు శ్రీనివాస రావు నాయక్ మాట్లాడుతూ శ్రీ హాథిరామ్ మహా భోగ్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలని,తండాల్లో ఈ కార్యక్రమం చేయుటకు ప్రభుత్వం నిధులను కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఏలూరు జిల్లా నూతన కమిటీకి ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బాణావతు మోహన రావు నాయక్, రాష్ట్ర కార్యదర్శి భూక్యా గోప్యా నాయక్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వడిత్యా రమేష్, గుగ్గులోతు రమేష్, లావుడియా కృష్ణకిషోర్, దారావతు హనుమంతు నాయక్,భూక్యా జ్యోతి,బాణావతు దేవి,బోడ ప్రమీల, దారావతు అరుణ మొదలగువారు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ ప్రసాదంతో శరీరం ఆత్మ ఒకటవుతాయి

### - గీతావళలి మాతాజీ వెల్లడి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణుడి ప్రసాదం వలన మానవుని శరీరం ఆత్మ ఒక్కటిగా మారతాయని ఇస్కాన్ శ్రీ రాధా దామోదర సేవ ట్రస్ట్ మాతాజీ గీతావలి పేర్కొన్నారు. ఆదివారం జీలుగుమిల్లి లోని ఇస్కాన్ టెంపుల్‌లో శ్రీ రాధా దామోదర్ సేవా ట్రస్టు ద్వారా గ్రామస్తులకు హరే కృష్ణ మంత్రాన్ని ఉపదేశించారు. అలాగే భగవద్గీత పారాయణం యొక్క విలువలను తెలియజేశారు. ఈ సందర్భంగా గీతావలి మాతాజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఇంటిలో భగవద్గీత ఉండాలని భగవద్గీత చదవడం ద్వారా సంఘంలో శాంతి కలుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు భగవద్గీతను అనుసరించి జీవించాలని సూచించారు. హరే కృష్ణ, కృష్ణ కృష్ణ, హరే హరే మంత్రం ద్వారా మానవుని శరీరం ఆత్మ ఒక్కటిగా ఉంటుందని అన్నారు. జీలుగుమిల్లిలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణానికి కేవిఎల్ నరసింహారావు స్థలాన్ని అందించారని,శ్రీ రాధా దామోదర్ సేవా ట్రస్ట్ ఫౌండర్ ఆచార్య ఏసీ భక్తి వేదాంతి స్వామి శ్రీల ప్రభు పాద ద్వారా ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం జరుగుతుందని మాతాజీ పేర్కొన్నారు. శ్రీకృష్ణుని కరుణా కటాక్షంతో జీలుగుమిల్లిలో ఇస్కాన్ టెంపుల్ నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభు జి శ్రీనిధి ప్రభు గ్రామస్తులు సుబ్రహ్మణ్యం మాస్టారు గంగాధర్ మహిళలు చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి



**వీరవాసరం,మేజర్ న్యూస్** : బాణాసంచా కాల్చడం వల్ల వాయు కాలుష్యం శబ్ద కాలుష్యం గురించికాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్లబ్ సెక్రటరీ కామిశెట్టి విజయలక్ష్మి వివరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీపావళి రోజున తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కాటన్ దుస్తులు ధరించడం, కాళ్లకు చెప్పులు వేసుకోవడం,చెవిలో దూదులు పెట్టుకోవడం వీలైనంతవరకు ఇళ్లల్లో దీపాలు వెలిగించుకోవాలని,పటాసులు లేకుండా దీపావళి జరుపుకోవడం సరి అయినదని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాపు వనిత క్లబ్ సభ్యులు ట్రెజరర్ కుంచే వేణు,గుండా సరస్వతి, సత్యకుమారి, నాగమణి,మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర లో జిఎస్ టి 2.0పై అవగాహనా సదస్సు




**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్** : మండలంలోని సీతారామపురం లోగల స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో జీఎస్టీ 2.0పై అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాశాఖ, టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఆదేశములతో జి.ఎస్.టి.2.0 సూపర్ జి.ఎస్.టి. 2.0 సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా స్వర్ణాంధ్ర విద్యాసంస్థల చైర్మన్ కె.వి.సత్యనారాయణ మాట్లాడుతూ జి.ఎస్. టి.2.0 వల్ల చిన్న వ్యాపారస్తులకు, వ్యవసాయ దారులకు లాభం చేకూరుతుందని అన్నారు.జి.ఎస్.టి.లో సర్టిఫైడ్ అకౌంటెంట్ చాగంటి లవ కుమార్ మాట్లాడుతూ ఇదివరకు 4 స్లాబులు ప్రస్తుతం 2స్లాబులు అయ్యాయని, టాక్స్ సులభతరం అయ్యిందని అన్నారు. కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరిలు మాట్లాడుతూ భారతదేశం వృద్ధి రేటు చైనా వృద్ధి రేటుతో దగ్గరలో ఉందని చెప్పారు. పాత జి.ఎస్.టి. వినియోగదారుడి పై భారం ఎక్కువగా ఉండేదని చెప్పారు.నిత్యవసర వస్తువుల మీద జి.ఎస్.టి.తగ్గిస్తూ ప్రాణానికి హాని కలిగించే పొగాకు వగైరా వస్తువుల మీద జి.ఎస్.టి.2.0 పెంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్,శ్రీదేవి, ఎంజిఎస్ ప్రసాద్,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కిరణ్మయి తదితరులు మాట్లాడారు. ఈ సందర్భముగా వ్యాస రచనా, పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.


**S.V.K.P & Dr K.S.RAJU ARTS & SCIENCE COLLEGE(AUTONOMUS)**
**PENUGONDA,W.G.Dt. – 534320.**
**Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram.**
Accredited By NAAC with 'A' & Recognised by UGC as "College with potential for Excellence"
**Phone : 08819 – 246126, 9066365365  Website : www.svkpandksrajucollege.edu.in**

**ADMISSION NOTIFICATION FOR CATEGORY – "B" & SPOT ADMISSIONS 2025-2026**

| Course | Intake | Category "B" Seats (30%) | Spot Admission |
|---|---|---|---|
| M.B.A | 60 | 18 | 22 |
| M.C.A | 60 | 18 | 02 |

Applications can be obtained from the college office on all working days from 21-10-2025 onwards between 10 A.M. to 4 P.M. or can also be downloaded from the college website. The filled in applications to reach the college before 26-10-2025. The eligibility, admission and the fees will be as per the Government of A.P. order. The merit list of eligible applications and the list of candidates offered seats from merit list will be displayed on the college website and notice board of the college on 26-10-2025

**Dr.Y.V.V.Appa Rao, M.Sc.,Ph.D.,**
**Principal**

**Dr.K.RAMACHANDRA RAJU, M.D.,**
**Secretary & Correspondent**

# జీఎస్టీ తగ్గింపుతో పెరగనున్న ప్రజల కొనుగోలు శక్తి




**- పాత జీఎస్టీ వసూలు చేసే వ్యాపారస్తులపై ఫిర్యాదు చేస్తే చర్యలు**
**- పండుగ వాతావరణంలో హేలాపురి ఉత్సవం - షాపింగ్ ఫెస్టివల్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జీఎస్టీ తగ్గించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో ఆదివారం రాత్రి జరిగిన 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్..లో భాగంగా నిర్వహిస్తున్న 'హేలాపురి ఉత్సవం షాపింగ్ ఫెస్టివల్ ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు ఎంతో లబ్ది కలుగుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో నిత్యావసర వస్తువులతో పాటు, ఎలక్ట్రానిక్స్, చిన్న, పెద్దతరహా వాహనాల ధరలు పెద్దఎత్తున తగ్గాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి కుటుంబాలు నెలకు 5 వేల నుండి 10 వేల రూపాయల వరకు ప్రతీ కుటుంబానికి ఆదా అవుతుందన్నారు.జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ,వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో పండుగ వాతావరణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని,ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు.శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో రాష్ట్ర ప్రభుత్వం ఏటా 8 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్నప్పటికీ, పేదవారికి అన్ని వస్తువుల ధరలు అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను తగ్గించాయన్నారు.ఈ సందర్భంగా హేలాపురి ఉత్సవం షాపింగ్ ఫెస్టివల్ లో 500 రూపాయలు, అంతకుమించి కొనుగోలు చేసిన వినియోగదారుల పేర్లను లక్కీ డ్రా తీసి ముగ్గురు విజేతలకు మొదటి



బహుమతిగా బైక్, రెండవ బహుమతిగా ఎయిర్ కండీషనర్, మూడవ బహుమతిగా ఎల్ ఈ డి టివిలను కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణకు సహకారం అందించిన దాతలు నవభారత్ లిమిటెడ్, గోద్రెజ్ అగ్రోవేట్ లిమిటెడ్, గోర్మెట్ పాప్ కార్నికా కంపెనీ, విన్నర్ సెరామిక్స్ లిమిటెడ్ యాజమాన్యాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు. హేలాపురి ఉత్సవం.. షాపింగ్ ఫెస్టివల్ ముగింపు ఉత్సవాలను పెద్దఎత్తున బాణాసంచాలతో పండుగ వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.ఈ సందర్భంగా కలెక్టర్‌తో సెల్ఫీ దిగేందుకు విద్యార్థినులు పోటీ పడ్డారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమీషనర్ నాగార్జునరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా పరిషత్ సీఈఓ ఎం.శ్రీహరి,ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భానుప్రతాప్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులందరికీ దీపావళి శుభాకాంక్షలు : సొసైటీ చైర్మన్ 'సరిపల్లి'



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు ప్రజలు కుటుంబ సభ్యులతో దీపావళి పండుగను ఆనందంగా జరుపుకోవాలని జీలుగుమిల్లి సొసైటీ చైర్మన్ సరిపల్లి సత్యనారాయణ రాజు అన్నారు. ప్రభుత్వం సూచించిన నియమాలతో కుటుంబ సభ్యులు పండుగ జరుపుకోవాలని సూచించారు. యువత బాణాసంచా కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నందున అప్రమత్తతో పండుగ జరుపుకోవాలని అన్నారు. సొసైటీ పరిధిలోని రైతులందరికీ కార్యాలయంలో ఎటువంటి పనులు ఉన్న తక్షణమే తన సంప్రదించాలని సూచించారు. తన పరిధిలో ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# మంచి చేసే కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి




**- 61 మందికి రూ.20 లక్షలు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మంత్రి**

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కోరారు.చంద్రబాబు సమర్థ పాలనకు పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్యానికి అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి నిదర్శనమన్నారు.పాలకొల్లులోని ఆయన కార్యాలయంలోఆదివారం సాయంత్రం పాలకొల్లు నియోజకవర్గం లో పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన 61మందికి 20లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూటమి నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మంచి చేసే కూటమి ప్రభుత్వంను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని,జరిగిన మేలును 10 మందికి చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారన్నారు.

నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. గ్రామస్థాయి నుంచి నావరకుకూటమి నాయకులంతా సేవాదృక్పథంతో పనిచేస్తున్నారన్నారు.ఒకేరోజు 61 మందికి 20 లక్షలు వైద్యసాయం అందించడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.మంత్రిరామా నాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని వెల్లబుచ్చారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దీపావళి సామాగ్రి అమ్మకాలకు తాత్కాలిక అనుమతులు : తహసిల్దార్



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** దీపావళి సందర్భంగా ఆది సోమ వారాల్లో సామాగ్రి అమ్ముకునేందుకు తాత్కాలిక లైసెన్స్‌లు మం జూరు చేసినట్లు తాసిల్దార్ ఐవివి సత్యనారాయణ తెలిపారు. పట్టణంలోని నెక్లెస్ రోడ్ లో 17 షాపులకు, మండలంలోని పలు గ్రామాల్లో 10 షాపులో నిర్వహించినందుకు అనుమతులు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. షాపులు నిర్వహణ ప్రాంతంలో చుట్ట, సిగరెట్ కాల్చేవారిని అనుమతించకూడదు అని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని, నీటిని షాపుల దగ్గర ఉంచుకోవాలన్నారు. షాపుల మధ్య దూరాన్ని కచ్చితంగా పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు. పోలీస్, ఫైర్, రెవిన్యూ సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉంటారని ప్రజలకు అందుబాటులో ధరలు ఉండేలాగా వ్యాపారస్తులు చూడాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు అన్నారు.

## 8 మంది లబ్ధిదారులకు రూ.13.55 లక్షలు

**- సిఎం సహాయనిధి చెక్కులు అందించిన ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని'**



**భీమడోలు,మేజర్ న్యూస్ :** ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 28 మందికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిని ఆదివారం అందజేసినట్లు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు తెలిపారు. వీరందరికీ ఆప్కాబ్ చైర్మన్ సిఫారసు మేరకు లబ్ధి విడుదలైందని ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి. దీనిలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని భీమడోలు మండలానికి చెందిన పదిమంది, గణపవరం మండలానికి చెందిన ఏడుగురు, నిడమర్రు మండలానికి చెందిన ముగ్గురు, ఉంగుటూరు మండలానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు రూ. 13.55 లక్షలు మంజూరయ్యాయి.వీటిని ఆయా మండలాలకు చెందిన టిడిపి,కూటమి నాయకుల సమక్షంలో టిడిపిపార్టీ కార్యాలయం లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎ.ఎం.సి.చైర్మన్ శేషగిరి, జడ్పిటిసి మాజీ సభ్యులు కరణం పెద్దిరాజు పాల్గొన్నారు.

## బాణాసంచా దుకాణాలను తనిఖీ చేసిన సీఐ విల్సన్



**భీమడోలు,మేజర్ న్యూస్ :** బాణాసంచా విక్రయ సమయంలో వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని భీమడోలు సీఐ యూజే విల్సన్ పిలుపునిచ్చారు. భీమడోలు సంతమార్కెట్ సమీపంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఆదివారం సీఐ పరిశీలి ంచారు. షాపులు వద్ద రక్షణా చర్యలు ఏ మేరకు ఉన్నాయో సీఐ పరిశీలించారు. దుకాణాల వద్ద విధులు నిర్వహించే ఫైర్, విద్యుత్, రెవెన్యూ సిబ్బందితో పాటు వ్యాపారులకు పలు సూచనలు చేశారు. నిబంధనలు తూచా తప్పకుండా పాటించా లని సీఐ ఆదేశించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అందరికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.గ్రామంలో ఒకే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 6 బాణాసంచా దుకాణాలను తనిఖీ చేసినట్లు నిబంధనలు మేరకు షాపులు ఏర్పాటు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. బాణాసంచా అమ్మకాలు జరిపే సమయంలో వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నారులు బాణా సంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు పర్యవేక్షించాలన్నారు.

# మున్సిపల్ బరిలో వంగవీటి రంగా వియ్యంకుడు బాబ్జి?

**– జనసేనలో కీలక నేత వంగవీటి రాధ మామ**

**– డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో నేరుగా సంబంధాలు**

**– 30 ఏళ్ళ క్రితమే చైర్మన్‌గా పనిచేసిన అనుభవం**

**నరసాపురం,మేజర్ న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లాలో ఒకపక్క విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.వాతావరణం చల్లబడింది. అయితే నరసాపురంలో మాత్రం రాజకీయ వాతావరణం వేడెక్కింది. రాష్ట్ర మున్సిపల్ మంత్రి నారాయణ త్వరలోనే మునిసిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడం ఒక కారణంకాగా,వంగవీటి రంగ వియ్యంకుడు జక్కం బాబ్జి మున్సిపల్ బరిలో నిలుస్తారని ప్రచారం జరగు తూండడం మరో కారణం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాపు బలిజ, ఒంటరి తదితర సామాజిక వర్గాలకు వంగవీటి మోహన రంగా బ్రాండ్ అంబాసిడర్ అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. రంగా కుమారుడు మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ నరసాపురం అల్లుడు. జనసేన పార్టీలో కీలకంగా ఉన్న జక్కం అమ్మాణీబాబ్జి చిన్న కుమార్తె పుష్పవల్లిని రాధాకృష్ణ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. రానున్న మున్సిపల్ ఎన్నికలలో జనరల్ అయితే జక్కం బాబ్జి,జనరల్ మహిళ అయితే బాబ్జి సతీమణి,మాజీ మున్సిపల్ చైర్మన్ అమ్మాణి చైర్మన్ గా బరిలో నిలిపేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం.గతంలో జక్కం బాబ్జి నరసాపురం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా పనిచేసి రైతుల మన్ననలను పొందారు.

అనంతరం యోగా గురువుగా ఈ ప్రాంత వాసులు అందరికీ ఆయన సుపరిచితులు.ఇక జక్కం అమ్మాణి విషయానికి వస్తే 1991 నాటి పుష్కరాల సమయానికి ఆమె నరసాపురం మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. అప్పట్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ నుండి చైర్ పర్సన్ గా విజయం సాధించిన ఈమె అందరి సహకారంతో నరసాపురం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించారనే పేరు ఉంది. వీరి హయాంలోనే పూరిపాకల్లో



నిర్వహిస్తున్న 22 మున్సిపల్ పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించారు. పట్టణ శివారు వార్డులకు కిరోసిన్ లాంతర్ల స్థానంలో విద్యుత్ సౌకర్యాన్ని కల్పించి వెలుగులు తీసుకొచ్చిన ఘనత వీరిదే. అంతేకాకుండా మునిసిపల్ కార్యాలయ ఆవరణలో భారీ రక్షిత మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం వీరి హయాంలోనే రూపుదిద్దుకుంది. 1991లో నిర్వహించిన పుష్కరాలలో అధిక శాతం నిధులు తెచ్చి నరసాపురం పట్టణ అభివృద్ధిలో భాగస్వాములయ్యారానే కీర్తి గడించారు.గడచిన ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ విజయంలో కూడా ఈయన కీలకంగా వ్యవహరించారు. పవన్ కళ్యాణ్‌తో ఉన్న సన్నిహిత సంబంధాలు, వంగ వీటి రాధాతో బంధుత్వం, జనసేన పార్టీలో స్థానికంగా క్రియాశీలకంగా ఉండడం వీటితోపాటు మూడు దశాబ్దాల క్రితమే పరిపాలన అనుభవాన్ని కలిగి ఉన్న అమ్మాణీ లేదా బాబ్జిలకే మున్సిపల్ చైర్మన్ పదవి దక్కుతుందని వారి అనుచరులు ధీమాగా చెబుతున్నారు.

# జీఎస్టీ సంస్కరణలు అన్ని వర్గాల ప్రజలకు వరం








**– సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు భేష్**

**– కొద్దికాలం తరచుగా తనిఖీలు నిర్వహించాలి : ఎమ్మెల్యే పితాని**

**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి వాటి ఫలాలు ప్రజలకు చేరేందుకు అధికారులు ప్రముఖ పాత్ర నిర్వహించాలన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జీఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలకు ఏమేరకు లబ్ది చేకూరుతుందో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున జిల్లా యంత్రాంగం అవగాహన కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన అభినందనలు తెలియజేశారు.తగ్గిన జీఎస్టీ ధరలు క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్నది లేనిది అధికారులు పర్యవేక్షించాలి అన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు మనం జిల్లా స్థాయి షాపింగ్ ఫెస్టివల్ తో పాటు దీపావళి సెలబ్రేషన్ జరుపుకుంటున్నామన్నారు. ఈ సెప్టెంబర్ 22వ తేదీ నుంచి జిఎస్టి అమల్లోనికి రావడం దీని ద్వారా చాలా వరకు స్లాబ్స్ అనేవి రేషనల్ చేసుకొని దాదాపు 8 వేల కోట్ల టాక్స్ రూపంలో కోల్పోయినప్పటికీ,ఇది ప్రజలకి సేవింగ్స్ లాగా ఉంటుందనీ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు.రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ చైర్పర్సన్ పీతల సుజాత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు ఏ విధంగా మేమే జరగాలనేది ఆలోచన చేస్తూనే ఉన్నామని దీనిలో భాగంగా జీఎస్టీ తగ్గింపుకు సహకారం అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బా రాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలో అనేదే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం ప్రజల కోసం ఆలోచనచేస్తున్నారన్నారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆహుతులను అలరించిన “శుభ లాబ్ ఉత్సవ్ 2.0” సాంస్కృతిక కార్యక్రమాలు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ ముగింపు కార్యక్రమం “శుభ లాబ్ ఉత్సవ్ 2.0” సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలలో భాగంగా ఆదివారం కాస్మోపాలిటన్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఆద్యాంతం అలరించాయి. భవన నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జి, కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ గంట త్రిమూర్తులు, టైలర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు స్వామి, డీ.ఆర్.ఓ బి.శివన్నారాయణ రెడ్డి,వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ కె.శైలజ శ్రీ,భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి, జీఎస్టీ స్పెషల్ ఆఫీసర్ ఏ.అప్పారావు, సహాయ కమిషనర్ వి. కేదారేశ్వరరావు, డిఎసి సుశీల తేజవతి, జిఎస్టీ అధికారులు ఎన్.గంగాధరరావు, వి. రాజేష్ కుమార్, డి.శ్రీనివాసరావు, బి.నీలిమ, ఎఇఓలు వి.శైలజ, బి.హెచ్ ఇందిరా, ఎస్.అజయ్, ఇటీఎలు కె.సత్యనారాయణ యాదవ్,జి.పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**– సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**





**పెదవేగి,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలన పట్ల ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని, అదేవిధంగా ప్రభుత్వం కూడా ప్రజల నమ్మకాన్ని నిజం చేస్తూ వారికి అన్ని విధాల అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికి, కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు,అధికారఅనధికార సిబ్బందికి, శ్రేయోభిలాషు లకు,ముఖ్యంగాతనను ఎల్లప్పుడూ ఎంతగానో అభిమానించే నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి బాణాసంచా కాల్చే సమయంలో అందరూ అప్రమత్తంగాఉండాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ప్రజలందరూ సురక్షితమైనసేఫ్ దీపావళిని జరుపుకోవాలని సూచించారు.దుగ్గిరాలక్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే చింతమనేనిని పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించారు. ఈసందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన చింతమనేనిసత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఆపదలో ఉన్న వారికి ఆపన హస్తం అందిస్తూనియోజకవర్గ పరిధిలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం బాధితులకు అందజేశారు.బి సింగవరం గ్రామానికి చెందిన కట్ట కృష్ణ రావుకి రూ.32100, పామర్తి చంద్రవతికి రూ.31500,పెదవేగి గ్రామానికి చెందిన తాత పుణ్యవతికి రూ.32500 ,గార్లమడుగు గ్రామానికి చెందిన ఈడ్పుగంటి బాలసరస్వతికి రూ.50205,మేడికొండ ఉషారాణికి రూ.1100 00, పర్వతానేని ఉష రాణికి రూ.74670మంజూరైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా తమకు అండగా నిలిచిన చింతమనేని ప్రభాకర్‌కి వారంతా కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన 'దేశం' నేత నాయుడు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలను నరకా సురుడు అనే రాక్షసుడు అనేక రకాల ఇబ్బందులకు గురి చేసేవాడని, ఆ బాధలు తట్టుకోలేక నరకాసురున్ని సత్యభామ వధించార న్నారు. చెడుపై మంచి విజయం సాధించిందని, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని నాయుడు ఆకాంక్షించారు.

## నేడు దీపావళి పండుగ సందర్భంగా పిజిఆర్ఎస్ రద్దు

భీమవరం,మేజర్ న్యూస్ : నేడు 20వ తేదీ సోమవారం దీపావళి పండుగ సందర్భంగా పిజిఆర్ఎస్ రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించ వలసినదిగా జిల్లా కలెక్టర్ కోరారు.

# విద్యా వ్యవస్థ బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం



### - ఏపీజేఎంఏ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

**తణుకు,మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తణుకు గమిని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎం.ఎస్.ఆర్. ఆంజనేయులు (ప్రగతి రాజా) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య కీలక దశ అని ఈ సమయంలో విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ తీసుకోవడం ద్వారానే ఉత్తమ పౌరులుగా తయారవుతారని చెప్పారు. గత ప్రభుత్వం విధానాల కారణంగా విద్యా వ్యవస్థ ఇబ్బందులు పాలైందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. స్కూలు విద్య నుంచి కళాశాల విద్య వరకు నాణ్యమైన విద్య అందించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేష కృషి చేస్తున్నాయని చెప్పారు. అనంతరం జిల్లాలో వివిధ ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఉన్న అధ్యాపకులను ఎమ్మెల్యే రాధాకృష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఐఈవో గొల్ల ప్రభాకర్, అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వ్యవస్థాపకులు లక్కీనేని ప్రసాద్, రాష్ట్ర అధ్యక్షుడు వి.వెంకట ప్రసాద్, అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వరరావు, జి.సాంబశివరావు డి.ప్రభాకర్, ఎస్.సి.శేఖర్ రావు, వై. శివ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గంపై దాడులకు వ్యతిరేక పోరాటాలకు సిద్ధం కావాలి

### - ఐ.ఎఫ్.టి.యు.నాయకులు బి సోమయ్య పిలుపు




**ఏలూరు,మేజర్ న్యూస్** : కార్మిక వర్గం తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు హరించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని ఐ.ఎఫ్.టి.యు. నాయకులు బి. సోమయ్య పిలుపునిచ్చారు. నవంబరు 1 నుండి 4 వరకు ఏలూరులో జరిగే ఇఫ్టూ రాష్ట్ర రాజకీయ తరగతులు ,జనరల్ కౌన్సిల్ నిమిత్తం ఆదివారం కోడేలు హమాలీ కాలనిలో ప్రచారం,విరాళాల సేకరణ సందర్భంగా ఆయన ప్రసంగించారు.నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కేంద్ర ప్రభుత్వం, పని గంటలు పెంచడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కార్మికవర్గంపై దాడి చేస్తున్నాయని ఆరోపించారు. ఈ విధానాలను తిప్పుకొట్టేందుకు కార్మిక వర్గం రాజకీయ చైతన్యంతో ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు.రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వి,జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాస రావు,నగర నాయకులురమణ,చిన్నబ్బాయి,శ్రీను, రమేష్, అప్పారావు, వెంకటేశ్వరరావు, నెహ్రూ బాబు, గంగరాజు,విజయ్ , త్రినాథ్,దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి,కార్తీక మాసం,నాగుల చవితి శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్** : ఏలూరు నియోజక వర్గ ప్రజలకు, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, సోదర సోదరీ మణులకు, కార్మిక, కర్షక శ్రామిక వర్గాలకు, పెన్షనర్లకు, రైతు సోదరులకు, వ్యాపార వాణిజ్య ప్రతినిధులకు, అందరికీ పేరుపేరునా దీపావళి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.

మంచి పరిపాలనను అందిస్తున్న కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి,మంత్రి నారా లోకేష్ కి,పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌కి, జనసేన, తెలుగుదేశం బిజెపి కూటమి పార్టీల నాయకుల కు, నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, జన సైనికులకు, మెగా అభిమానులకు దీపావళి, కార్తీక మాసం ప్రారంభోత్సవ ,నాగుల చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# జీలుగుమిల్లి సర్కిల్లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు : మేధావుల విజ్ఞప్తి



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జీలుగుమిల్లిలో నాలుగు రోడ్ల సర్కిల్లో ఏర్పాటు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బహుజనులు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రానికి వచ్చే జాతీయ రహదారిలో ప్రధాన సర్కిల్ జీలుగుమిల్లిలోని జగదంబ సెంటర్. ఈ సర్కిల్లో నాలుగు రోడ్లు కలవడం రాష్ట్ర సరిహద్దు కావడం ఆ ప్రాంతాన్ని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అంబేద్కర్ సర్కిల్ గా నామకరణం చేయాలని ఎస్సీ ఎస్టీ బహుజనుల పోరం మేధావులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర సరిహద్దులో 365 బి బి జాతీయ రహదారి నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో నాలుగు రోడ్లు కూడలిలో సర్కిల్ ఏర్పాటు చేయటం అనివార్యమైంది. ఆ సర్కిల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్ర రాష్ట్రం వైపు వచ్చే ప్రతి వాహనానికి ఆంధ్ర రాష్ట్రం మేధావి వర్గం గుర్తుకు వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. అందున పోలవరం నియోజకవర్గం రిజర్వ్ నియోజకవర్గం కావడం బాబాసాహెబ్ అంబేద్కర్ దయవల్ల రిజర్డు నియోజకవర్గాలు ఏర్పడ్డాయి అందుకు ఆయన గుర్తుగా ఏజెన్సీ ముఖ ద్వారం, ఆంధ్ర రాష్ట్రానికి ముఖద్వారం అయిన జీలుగుమిల్లిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అనేకమంది మేధావులు ప్రజలు విజ్ఞప్తులను చేస్తున్నారు. ఉన్నత అధికారులు అన్ని అవకాశాలను పరిశీలించి జీలుగుమిల్లిలో ఏర్పాటు కాబోయే సర్కిల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని స్మృతి వనాన్నిఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**కైకలూరు,మేజర్ న్యూస్** : ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. కైకలూరు మండలం ఆచవరం గ్రామానికి చెందిన బుర్ల రామస్వామి భార్య తులసమ్మ ఇద్దరు కుమార్తెలు నివాసం ఉంటున్నారు. 60 వేల రూపాయలు నగదు రెండు కాసులు బంగారం ఆధార్ కార్డులు రేషన్ కార్డ్ పూర్తిగా దగ్ధమయ్యాయి. అర్ధరాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో కట్టుకునే బట్టలతో సహా నిరాశ్యులయ్యారు. రెక్కడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం దిక్కులేని స్థితిలో రోడ్డును పడ్డారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పైడిమరి మాల్యాద్రి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి కొంతమేర ఆర్థిక సాయం డబ్బులు బియ్యం ఇచ్చి వారికి భరోసానిచ్చారు. తెలుగుదేశం పార్టీ కైకలూరు మండల పార్టీ అధ్యక్షులు పెనుమత్స త్రినాధ రాజు,పి.రాధాకృష్ణ,మహమ్మద్ జానీ, అద్దేపల్లి బ్రహ్మాజి, తలారి చిన్న సీతారామయ్య, బొడవుల నాంచారయ్య, ఏకుల కిట్టయ్య,ఈదర నాగరాజు, మడపాటి వీర్రాజు, బుర్ల రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



**చింతలపూడి, మేజర్‌న్యూస్** : క్యాట్ నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లెవెల్ -1లో చింతలపూడి శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. మ్యాచ్ అసెస్మెంట్ టెస్ట్‌లో 16 కెమిస్ట్రీ అసెస్మెంట్లో 12 ఫిజిక్స్ 10 సెలక్షన్స్ తో మొత్తం 38 సెలక్షన్ సాధించి రాజమండ్రి జోన్ లోని సెకండ్ ప్లేస్ లో నిలిచారు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ ఇలాంటి ఎన్నో అద్భుత విజయాలు సాధించాలని సెలక్షన్ సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. దీక్ష పట్టుదల విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ప్రతి ఒక్కరు కూడా తమ అభ్యసిస్తున్న విద్యపై నిర్దిష్ట ప్రణాళిక ఏర్పరచుకొని చదివితే విజయం సాధిస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజీఎంఎస్ పార్థసారధి ,ఏలూరు రీజినల్ ఇన్చార్జ్ సి.హెచ్. ఉదయభాస్కర్, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేశ్వరావు,పాఠశాల ఎకాడమిక్ డీన్ చెన్నకేశవులు, ఏ.ఓ రవీంద్ర ప్రసంగించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి : సిపిఐ




**కుక్కునూరు, మేజర్ న్యూస్** : రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు కుక్కునూరు మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సీపీఐ కుక్కునూరు మండల సమితి కోరారు.ఈ సందర్భంగా కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె. లక్ష్మయ్య మాట్లాడుతూ సీసీఐ కేంద్రం ఏర్పాటు కాకపోవడంతో పత్తి ప్రవేటు వ్యాపారస్తులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు పత్తి తీత సీజన్ కావడంతో దళారులు కన్ను పడి రైతు నిలువు దోపిడీకి గురైతున్నాడని పేర్కొన్నారు. తక్షణమే అధికారులు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా.శ్యామల,రైతు సంఘం జిల్లా నాయకులు మైసాక్షి. వెంకటాచారి, సహాయ కార్యదర్శి కూరాకుల. బాబూరావు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన

- మచిలీపట్నం పార్లమెంటు పరిశీలకులు జెట్టి గురునాధరావు
- ఉమ్మడి కృష్ణ జిల్లా వైసిపి ఎస్సి సెల్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



**మచిలీపట్నం / జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గంలో మచిలీపట్నం గోల్డెన్ కన్వెన్షన్ హాల్ వద్ద ఆదివారం తెలుగుదేశం పార్టీ, కుటమి ప్రభుత్వం వైఫల్యాలపై రౌండ్ టేబుల్ సమావేశం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రవేటి కరణను వ్యతిరేకిస్తూ,కల్తీ మద్యాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనతో ముందుకు వెళ్తుందని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందని పేద ప్రజలకు వైద్య విద్య అందుబాటులో లేకుండా రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి నిర్మించిన 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించి డాక్టర్ విద్యను విద్యార్థులకు అందకుండా చేయటమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. డాక్టర్ చదవాలని ఎంతో ఆశతో ఉన్న విద్యార్థులకు ఇతర దేశాలు వెళ్లి ఫీజులు కట్టి చదువుకునే పరిస్థితి ఇట్లాంటి పరిస్థి నుండి జగన్మోహన్ రెడ్డి కృషి మేరకు ఈ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకొస్తే వాటిని ప్రైవేటుపరం చేయాలని ఆలోచన దుర్మార్గమైన చర్య దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతూ అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటుందన్నారు.ఈ సమావేశంలో వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు సుధాకర్ బాబు,రాష్ట్రఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ,మాజీ జెడ్పిటిసి సభ్యులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు ,జంగారెడ్డిగూడెం పట్టణ కార్యదర్శి వీరవల్లి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సమైక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శిగా 'అజాద్'



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముస్లిం సమైక్య వేదిక ఏలూరు జిల్లా ప్రధానకార్యదర్శిగా షేక్అజాద్ నియమితులయ్యారు. ఆదివారం మంగళగిరి ఈద్గా షాది ఖానాలో జరిగిన రాష్ట్ర ముస్లిం సమైక్య ముస్లిం వేదిక రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ముస్లిం సమైక్య వేదిక అధ్యక్షుడు సయ్యద్ సలా ఉద్దీన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ప్రధానకార్యదదర్శిగా నియమితులైన అజాద్ మాట్లాడుతూ జిల్లాలో ముస్లిం సమైక్య వేదిక గా ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి హక్కుల కోసం కృషి చేస్తాం అని, ముస్లిం మైనార్టీల సమస్యల పై సమైక్య వేదికగా పోరాడతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ పాషా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ,ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర నాయకులు సర్దార్,మసిఉల్లా,తదితరులు పాల్గొన్నారు .

## రోడ్డుకి గ్రావెల్ పోశారు 'సూర్య' వార్తకు స్పందన





**బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్:** స్థానిక సంతపాకల్లో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డుకు ఇరువైపులా గ్రావెల్ పోశారు. సీసీ రోడ్లు నిర్మిస్తున్నారు కానీ ఇరువైపులా గ్రావెల్ పోయకుండా అధికారులు కాంట్రాక్టర్లు రోజులు గడుపుతున్నారు. ఈ విషయమై రోడ్డుకి గ్రావెల్ పోయారా.. పట్టించుకోని అధికారులు అనే వార్త సూర్య పత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధేయతమే. ఈ వార్తకు స్పందించిన అధికారులు సీసీ రోడ్డుకి ఇరువైపులా కాంట్రాక్టర్తో మట్టి పోయించారు.ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినందుకు స్థానికులు సూర్య పత్రిక కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 21న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఈ నెల 21మంగళవారం ఉదయం 9 గంటల నుండి జంగారెడ్డి గూడెం బాయ్స్ హైస్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి అండర్-14,అండర్-17 బాల బాలికలకు కబడ్డీ,ఖో-ఖో,వాలీ బాల్, చెస్, యోగ, పోటీలలో ఎంపికలు జరగనున్నాయి.

కనుక డివిజన్లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలల విద్యార్థులు డివిజన్ స్థాయి ఎంపికలో పాల్గొనాలని ప్రధానోపాధ్యాయులు పి.సోమశేఖర్ ఒక ప్రకటనలో కోరారు.

## 21న ఒంగోలులో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 21న ప్రకాశం జిల్లా ఒంగోలు కేంద్రంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

కనుక జిల్లాలో ఉన్న 7నియోజకవర్గాల నాయకత్వం అంతా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి, మహిళ, విద్యార్థి, యువసేన,ఎం ఇ ఎఫ్, వీహెచ్పీఎస్ తదితర అన్ని సంఘాలతో హాజరు కావలసిందిగా పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి విస్సంపల్లి సిద్దు మాదిగ పిలుపునిచ్చారు.

ఎంఆర్పిఎస్ పురుడుబోసుకున్న కేంద్రం ప్రకాశం జిల్లా ఒంగోలు కనుక ఏలూరు జిల్లా నుండి పెద్ద ఎత్తున ఒంగోలు చేరుకోవాల్సిందిగా కోరారు.

## పేకాట శిబిరంపై దాడి : ఐదుగురి అరెస్టు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై భీమడోలు సిఐ యు జే విల్సన్ ఆధ్వర్యంలో ఆదివారం ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్కి రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో కలిసి ద్వారక తిరుమల మండలం గుండుగోలను కుంట గ్రామంశివారులో పేకాటస్థావరంపైదాడులు నిర్వహిం చారు. ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4మోటార్ సైకిల్స్ ,రూ.41,200 లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు కోడి పందాలు, పేకాట లు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా కోడిపందాలు గాని పేకాటలు నిర్వహిస్తున్నటు వంటి సమాచారాన్ని డయల్ 112 కు గాని లేదా ద్వారక తిరుమల ఎస్సై ఫోన్ నెంబర్ 9440796653 నకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి దాతల సహకారం శుభ పరిణామం



**కామవరపుకోట / జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** స్థానిక కామవరపుకోట ప్రభుత్వం డిగ్రీ కళాశాల అభివృద్ధి కొరకు దాతలు ముందుకు రావడం శుభ పరిణామం అని కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు గారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కామవరపుకోట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబానికి చెందిన చిరు వ్యాపారి సిరిగినేటి తారక శ్రీనివాసరావు సోషల్ వర్కర్ మున్నంగి శ్రీను ,సిపిడిసి మెంబర్ మధుసూదన్ చే కళాశాల గ్రంథాలయానికి 10 కుర్చీలతో పాటు 8 మంది విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావుతో పాటు అధ్యాపక సిబ్బంది దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు గారు, ఐ.క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, సి.పి.డి.సి మెంబర్ వి. మధుసూదన్, సోషల్ వర్కర్ శ్రీను మున్నంగి, అధ్యాపకులు ధారావతు మల్లేష్,బి రాజు, పి ఏడుకొండలు ఎం విజయ కృష్ణతో పాటు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి : సిపిఎం



**కుక్కునూరు,మేజర్ న్యూస్:** 3 నెలలుగా గోదావరి వరద మండలాన్ని చుట్టుముట్టడంతో వ్యవసాయ పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మీడియం కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథి నాగేంద్రరావు మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా ఓవైపు గోదావరి వరద మండలాన్ని చుట్టుముట్టి ఉండటం, మరోవైపు అదును దాటడంతో రైతులు మిర్చి, పత్తి, పంటల సాగును విరమించుకున్నారని తెలిపారు. ముంపు మండలాల్లోని కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ తెలంగాణ ప్రాంతానికి వెళ్లిపనులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. మండలాల్లోని నిర్వాసితులకు పునరావాస, ఇంటి పరిహారం, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఇక్కడి నుండి తరలించే తేదీనే కటాఫ్ తేదీగా నిర్ణయించి పరిహారం చెల్లించాలని, నిర్వాసితులకు పునరావాస కాలనీల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఆ ప్రాంతంలో ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, వ్యకాసమండల కార్యదర్శి షేక్ ఖాసీం, నాయకులునాగేశ్వరరావు,లక్ష్మయ్య,నగేష్,కుమారి, బాలరాజు,సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# బాణాసంచా ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

**– ప్రమాదరహిత దీపావళిని సంతోషంగా జరుపుకుందాం : జిల్లా కలెక్టర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ ప్రమాదరహిత దీపావళిని సంతోషంగా జరుపుకునేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ నుండి ఆది వారం జిల్లాలో బాణాసంచా ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్‌తో కలిసి కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో లైసెన్స్ కలిగిన బాణాసంచా తయారీ, నిల్వ, అమ్మకాల షాపుల వద్ద విద్యుత్, షార్ట్ సర్క్యూట్,అగ్ని ప్రమాదాల సమయంలో మంటలను ఆర్పేందుకు ఉపయోగించే పరికరాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు తనిఖీ చేయాలనీ, భద్రత ఏర్పాట్లపై షాపులు యజమానులకు అవగాహన కలిగించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణకు జిల్లా కలెక్టరేట్‌లో 18002331077టోల్ ఫ్రీ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని,అదేవిధంగాఅన్ని రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. బాణాసంచా దుకాణాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించకుండా విద్యుత్ శాఖాధికారులు విద్యుత్ కనెక్షన్లను పరిశీలిం చాలన్నారు.విద్యుత్ శాఖ అధికారులు జిల్లా స్థాయిలో 1912 టోల్ ఫ్రీ నెంబర్‌తో,9440902926, 9440904037, 9491030712 నంబర్లతో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రమాద సమయంలో కంట్రోల్ రూమ్ సిబ్బందికి సమాచారం అందిస్తే వెంటనే సహాయక చర్యలు తీసుకుంటారన్నారు. బాణాసంచా హోల్ సేల్ షాపుల వద్ద ప్రజలు పెద్దఎత్తున గుమికూడకుండా చర్యలు తీసుకోవాల న్నారు.బాణాసంచా వలన కలిగే ప్రమాదాలు, వాటి నివారణాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తే ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ బాణాసంచా దుకాణాల వద్ద తప్పనిసరిగా భద్రతా చర్యలు ఉండేలా అధికారులు తనిఖీలు చేయాలనీ,డ్రమ్ములతో నీరు, ఇసుక బకెట్లు ఉండేలా చూడాలన్నారు.

బాణాసంచా అనధికార రవాణా కారణంగా ప్రమాదాలు సంభవి స్తుంటాయన్నారు. గత సంవత్సరం ఏలూరులో బాణాసంచాను స్కూటర్‌పై తరలిస్తుండగా పేలి ఇద్దరు దుర్మరణం పాలయ్యారని, అటువంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు.డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న,ఆర్డీఓలుఅచ్యుత అంబరీష్, రమణ,డిపిఓ కె.అనురాధ, జిల్లాఅగ్నిమాపక శాఖాధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కెఆర్ పురం ఐటీడీఏకు జాతీయ అవార్డు పట్ల ఎంపి అభినందనలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పోలవరం నియోజకవర్గంలోని ' కెఆర్ పురం' ఐటీడీఏ రాష్ట్రం లోనే ఉత్తమ ఐటీడీఏగా "ప్రధానమంత్రి జన్ మన్ ఆది కర్మయోగి అభయాన్" అవార్డు అందుకోవడంపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె రాములు నాయక్ కు, ఐటీడీఏ చైర్మన్‌గా ఉన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి ఎంపీ లేఖ రాశారు. ప్రభుత్వ పథకాల విజయవంతానికి కృషి చేయటం, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు, గ్రామసభలు పెట్టి ప్రజల సమక్షంలోనే సమస్యలను అడిగి తెలుసుకు ని వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటి పనుల్లో ఐటిడిఏ అధికారులు కనబరుస్తున్న ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం సంతోషం కలిగించిందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర పురోగతికి అర్థం ఉంటుందని టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ చెప్పిన విషయాన్ని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు 2000 సంవత్సరంలో జీవో 3 తీసుకువచ్చి గిరిజనులలో మనోధైర్యాన్ని నింపిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ గుర్తు చేశారు. ఉత్తమ ఐటీడీఏ గా ప్రధానమంత్రి జన్ మన్ ఆది కర్మయోగి అభయాన్ అవార్డు రావడానికి కారణమైన ఐటీడీఏ చైర్మన్,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి, ప్రాజెక్టు అధికారితో పాటు డివిజన్, మండల అధికారులు, ట్రైనర్స్, గ్రామస్థాయిలో పనిచేసిన ఇతర ఉద్యోగులు అందరికీ మరోసారి అభినందనలు చెబుతున్నారన్నారు.

# అందరికీ దీపావళి శుభాకాంక్షలు : ఎంపీ పుట్టా మహేష్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. దీపావళి పండుగ సందర్భంగా ఒక ప్రకటన విడు దల చేశారు. నరకాసుర వధ తర్వాత ఇంటింటా దీపాలు వెలిగించుకుని సంతో షంగా జరుపుకునే వెలుగుల పండగ దీపా వళి అని, దుష్టశక్తులపై దైవశక్తి, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి అన్నారు.గత ఏడాది దీపావళి ముందు అన్నా క్యాంటీన్ల ప్రారంభం, పెన్షన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం పథకం వంటి హామీలు అమలు చేసి ప్రజల ఇళ్లల్లో వెలుగులు నింపిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం,ఈ ఏడాది తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు పథకం, మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉద్యోగాలు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం వంటి పథకాలు అమలు చేసిందన్నారు.ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మరోసారి దీపావళి శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎంపీ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## ప.గో.జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్:**దీప కాంతులతో శోభాయమానం గా సంప్రదాయబద్దంగా నిర్వహించుకొనే పండగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాం క్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది.మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకట పై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాము.ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : మంత్రి కొలుసు పార్థసారధి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దీపావళి పండగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరూ ఆనందోత్సా హాలతో దీపావళి పండుగ జరుపు కోవాలని, దీపాల పండుగ ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపాలని మంత్రి పార్థసారధి ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియ చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి తెలియ చేస్తూ ఈ పండుగ 'చెడుపై మంచి సాధించిన విజయానికి' ప్రతీకని,ఇది ప్రజలందరి జీవితాలలో వెలుగులు సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

భద్రత,పర్యావరణంపై విజ్ఞప్తి–పండుగను ఆనందంగా, సురక్షితం గా జరుపు కోవడానికి జిల్లా ఎస్పీ ప్రజలకు ముఖ్యమైన సూచనలు చేశారు.పిల్లలు బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే టపాకాయలు కాల్చాలని సూచించారు.ప్రజలు పర్యావరణానికి హానిలేని టపాసులను మాత్రమే వినియోగిం చాలని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ధ్వని,వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు.ప్రజలందరూశాంతియుత వాతావరణం లో దీపావళి పండుగను ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ విజ్ఞప్తి చేసినారు విజ్ఞప్తి చేశారు.

# గంగానమ్మ అమ్మవారి సంబరాల్లో పూజలు చేసిన ఎమ్మెల్యే బడేటి





**ఏలూరు,మేజర్‌న్యూస్:**స్థానిక 33వడివిజన్ చిట్టివలస పాకలో గంగానమ్మ అమ్మవారి సంబరాలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేకపూజల్లో శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, డివిజన్ మాజీ కార్పొరేటర్ కరణంలోకేష్(బన్నీ) కార్పొరేటర్ కత్తెర రామ్మోహన్‌రావు, డివిజన్ ఇంచార్జ్ పిలారిశెట్టి సంధ్య సురేష్ కుమార్,డివిజన్ నాయకులుచింతలపూడిసత్యనారాయణ,ఆకుల శ్రీనివాస రావు, కరణం దుర్గారావు,జనగాబుజ్జి,గుడ్లరాము, తదితరులు పాల్గొన్నారు.